

# EINSTEIN

## QUIZ COMPETITION

యర్రగొండ పాలెం పట్టణ స్థాయిలో 6 వ తరగతి నుండి 9 వ తరగతి చదువుతున్న వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కొరకు **APCOST** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) మరియు **P.S.V.** (ప్రజా సైన్స్ వేదిక - జె.వి.వి. - ప్రకాశం జిల్లా శాఖ ) సహకారంతో **IGNITE PHYSICS GROUP** ఆధ్వర్యంలో 2016 సంవత్సరం మార్చి 14 వ తేదీ '**ఐన్‌స్టీన్ జయంతి**' ని పురస్కరించుకుని **EINSTEIN QUIZ COMPETITION** ను మార్చి 17 వ తేదీన నిర్వహించుచున్నామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

ఈ క్విజ్ పోటీ కార్యక్రమం లో పాల్గొనదలచిన విద్యార్థి బృందం నందు **నలుగురు విద్యార్థులు** మాత్రమే ఉండవలెను. వారు 6 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు **ఒక్కో తరగతి నుండి ఒక్కొక్కరు** వంతున మాత్రమే ఉండవలెను. ఒక పాఠశాల నుండి ఒక్క బృందం మాత్రమే పాల్గొనవలయును.

**IGNITE PHYSICS GROUP** ఉద్దేశ్యం : విద్యార్థులలో సైన్స్ అంశాల పట్ల పఠనాభిలాషను, శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడం. అంతే తప్ప బహుమతులను అందజేయడం కాదు.

**పట్టణ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థి బృందం నకు నామమాత్రపు పుస్తక బహుమతులు అందజేయబడును.**

ప్రథమ బహుమతి
ద్వితీయ బహుమతి
తృతీయ బహుమతి (మూడు బహుమతులు మాత్రమే)

ఆసక్తి గల పాఠశాల విద్యార్థి బృందం తమ పేర్లను సంబంధిత పాఠశాల యాజమాన్యము వారి ద్వారా మార్చి 16 వ తేది సాయంత్రం 5 గంటలలోగా నమోదు చేయించుకోగలరు.

## ఎటువంటి ప్రవేశ రుసుము లేదు

**క్విజ్ విధానం** : క్విజ్ కార్యక్రమం నందు 6 రౌండ్స్ ఉంటాయి. ఎలిమినేషన్ కూడా ఉండవచ్చును. ప్రశ్నలు తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలలో అడుగబడతాయి.

1. ఫిజికల్ సైన్స్
2. బయోలజీ
3. మన విశ్వం
4. విజువల్ అంశాలు
5. ఐన్‌స్టీన్ జీవిత చరిత్ర విశేషాలు
6. నిత్యజీవితంలో సైన్స్

క్విజ్ నిర్వహణ తేది : మార్చి 17 సమయం : మధ్యాహ్నం 2-00 గంటలకు.

క్విజ్ నిర్వహణ వేదిక : ప్రభుత్వ ఉన్నత పాఠశాల , యర్రగొండ పాలెం, ప్రకాశం జిల్లా.


| వివరములకు: | | | |
|---|---|---|---|
| | వి.నాగమూర్తి | - ఫిజిక్స్ టీచర్ | 9441786635 |
| | శాఖమూరి శ్రీనివాసరావు | - ఫిజిక్స్ టీచర్ | 9441075753 |
| | షేక్ ధనిషా | - ఫిజిక్స్ టీచర్ | 9703461969 |
| | షేక్ సలాం | - ఫిజిక్స్ టీచర్ | 9441587027 |

ఇట్లు

**IGNITE PHYSICS GROUP**